# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

సోమవారం 31, జులై 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ





## భారీ చేరికలతో..

# కాంగ్రెస్‌లో జోష్

### ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో 500మంది చేరిక..

- కాంగ్రెస్ కండవాలు కప్పి ఆహ్వానించిన ఎడవల్లి..
- కాంగ్రెస్ పార్టీతోనే బంగారు భవిష్యత్తు
- తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది కాంగ్రెస్ పార్టీతోనే
- కేంద్ర రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

శ్యామ్ జూలై 30( కెరటం ప్రతినిధి)

రాబోయే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, నిరుపేద ప్రజలకు బంగారు భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం పాడడం ఖాయమని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం ధన్ బాద్ నందు జిల్లా కాంగ్రెస్ నాయకులు సునీల్ అధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో 500 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమములో ముందుగా రుద్రంపూర్ ఐటీఐ దగ్గర నుండి రుద్రంపుర్,గౌతంపుర్,దన్ బాద్ వరకు భారీ మోటార్ సైకిళ్ళు మిగతా 2లో..



# నాకు ఏ బాద్ వద్దు!

## కొత్తగూడెం నుంచే పోటీ..

- త్వరలో ప్రత్యక్ష రాజకీయాలకు నాంది
- కొత్తగూడెం నా జన్మభూమి.. కర్మభూమి..
- 60శాతం ఉన్న బీసీలకు కొత్తగూడెం టికెట్ కేటాయించాలి
- ముషీరాబాద్ నుంచి పోటీ చేస్తాననే ప్రచారం అవాస్తవం
- నూతన కొత్తగూడెం నిర్మాణం కొరకు మనమందరం కష్టపడాలి
- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జి.ఎస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- కొత్తగూడెం క్లబ్‌లో డా.జిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న డా.గడల
- రానున్న రోజుల్లో డా.జిఎస్ఆర్ ట్రస్ట్ కార్యాచరణ దిశానిర్దేశం
- తదుపరి కార్యాచరణను ప్రకటించిన డా.గడల
- వచ్చే నెల 5నుంచి ప్రారంభం కానున్న గడపగడపకు గడల కార్యక్రమం

3 లో




## మణిపూర్ మారణకాండను నిరసిస్తూ

# ఖమ్మంలో శాంతి ర్యాలీ

- భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు
- ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిపిసిసి సభ్యులు మహమ్మద్ జావిద్

2 లో

## మణిపూర్ హింసకు కేంద్రానిదే బాధ్యత

- సహజ వనరులను కార్పొరేట్‌కు కట్టబెట్టేందుకే కుట్రలు
- ఉద్దేశపూర్వకంగానే బీజేపీ విద్వేషాలను రేకెత్తిస్తోంది
- సీపీఐ(ఎం) జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్

2 లో..

# నాకు ఏ బాద్ వద్దు

## కొత్తగూడెం నుంచే పోటీ..



- త్వరలో ప్రత్యక్ష రాజకీయాలకు నాంది
- కొత్తగూడెం నా జన్మభూమి.. కర్మభూమి..
- 60శాతం ఉన్న బీసీలకు కొత్తగూడెం టికెట్ కేటాయించాలి
- ముషీరాబాద్ నుంచి పోటీ చేస్తాననే ప్రచారం అవాస్తవం
- నూతన కొత్తగూడెం నిర్మాణం కొరకు మనమందరం కష్టపడాలి
- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డా.జి.ఎస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు
- కొత్తగూడెం క్లబ్‌లో డా.జిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యుల ఆత్మీయ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న డా.గడల
- రానున్న రోజుల్లో డా.జిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా చేసే కార్యాచరణ దిశానిర్దేశం
- తదుపరి కార్యాచరణను ప్రకటించిన డా.గడల
- వచ్చేనెల 5 నుండి ప్రారంభం కానున్న గడప గడపకు గడల కార్యక్రమం

శ్యామ్ జూలై 30 (కెరటం ప్రతినిధి):

"నాకు ముషీరాబాద్ కాదు.. ఏ బాద్ వద్దు.. పోటీ చేస్తే కొత్తగూడెం నుంచి మాత్రమే చేస్తా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న మూడు జనరల్ స్థానాల్లో ఎవరు ప్రార్థిద్దాం వహిస్తారు అందరికీ తెలుసు.. కొత్తగూడెం గడ్డ బీసీల అడ్డ.. కొత్తగూడెంలో 60 శాతం ఉన్న బీసీలకు టికెట్ కేటాయించాలి.. కెసిఆర్ ఆదేశిస్తే కొత్తగూడెం ప్రజల ఆశీర్వదిస్తే ఈ గడ్డ నుంచి పోటీ చేస్తా.. త్వరలోనే ప్రత్యక్ష రాజకీయాలకు నాంది పలుకుదాం.. కొత్తగూడెం నా జన్మభూమి నా కర్మభూమి ఈ గడ్డలోనే పుట్టాను ఏ గడ్డలోనే నన్ను పాతి పెట్టాలి... ఆస్తులు పోగు చేసుకునే ఆలోచన నాది కాదు సేవకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటా.."

అని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రమైన కొత్తగూడెం క్లబ్లో ఆదివారం డాక్టర్ జిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు పొందిన ప్రజలు, అభిమానులు భారీ సంఖ్య లో హాజరయ్యారు. కొత్తగూడెం క్లబ్ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో నిర్వహించబోయే తదుపరి కార్యాచరణ ప్రకటించారు. కొత్తగూడెం మార్పు మాత్రమే నా తపన, ధ్యేయమని మరో సారి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఈ నియోజకవ ర్గంలో బీసీ అభ్యర్థిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అలాగే త్వరలో ప్రారంభించబోతున్న గడప గడపకు గడల కార్య క్రమం ప్రారంభంకానుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో, తండల్లో, పంచాయితీలలో పట్టణంలోని ప్రతి వాడవాడాలా ప్రజలలోకి వెళ్ళనున్నట్లు గడల ప్రకటిం చారు. కొత్తగూడెం అభివృద్ధి అంటే ప్రజలలో మార్పు రావా లని వారి జీవిత విధానంలో మార్పును కోరుకుంటున్నట్లు తెలిపారు. కొత్తగూడెం ప్రాంత ప్రజలకు ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. తాను ఉన్న స్థాయికి తన ప్రజలకు కావలసిన సేవ చేస్తున్నానని, ఇంకా తన సర్వీస్ 7 నుంచి 8 సంవత్సరాల వరకు ఉందని అది ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడంతో తీరుతుందని అన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక హెల్త్ క్యాంపులు, శ్రీ శక్తి, మహిళా శక్తి, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజ నం, లైబ్రరీలో ఉచిత వై ఫై సౌకర్యం, అనేక సేవా కార్య క్రమాలు చేపట్టామని ఇక ముందు ముందు కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. నా ప్రాణం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని నా జన్మభూమి, కర్మభూమి ఇదేనన్నారు. ఈ మధ్య కొన్ని పత్రికల్లో చూసాన ని గడలకు ముషీరాబాద్ అని.. ముషీరాబాద్ కాదు,హైదరా బాదు కాదు ఏ బాదు ఇచ్చినా నేను ఎక్కడికి వెళ్లనని ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశిస్తే కొత్తగూడెం ప్రజలు ఆశీర్వదిస్తే కొత్తగూడెం నుంచి పోటీ చేస్తానని కొత్తగూడెం జన్మభూమి కర్మభూమి అని ఈ మట్టిలోనే కలిసిపోతానని ఇక్కడ ప్రజల తో నాకు విడదీయలేని అనుబంధం ఉందని,పుట్టిన ప్రాంతా నికి సేవ చేయాలనే ఇక్కడికి వచ్చానని ఏ బాదు వెళ్ళనని అని స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న పది నియోజకవర్గాలు ఎవరెవరు కేటాయిస్తారని అందరికీ తెలిసిందేనని, ఉన్న మూడు జనరల్ స్థానాలు కొత్తగూడెం, ఖమ్మం, పాలేరు అని ఖమ్మం పాలేరు ఎవరెవరికి ఇస్తారో చూసామని, ఉన్న ఒక్క కొత్తగూడెం బహు జనులకు, 60 శాతం ఉన్న బహుజనులకు ఉన్న ఒక కొత్తగూడం సీటు ఇవ్వాలన్నారు. ఉన్న ఒక్క సీట్ ని కూడా లాక్కుంటారా,అని మీరు తినే కంచంలో మేము చేయి పెట్టడం లేదని,మా కంచంలో కూడా చేయి పెడతారా? అని ప్రశ్నించారు. ఉన్న మూడు జనరల్ స్థానాల్లో రెండు వేరే వర్గాల వారికి కేటాయించగా ఒక్క మిగిలిన ఒక్క జర్నల్ స్థానం బీసీల కేటాయించాలని గడలు ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని కొత్తగూడెం మరింత అభివృద్ధి చెందాలని అన్నారు మొర్రెడికి ఇరువైపుల్లా కరకట్ట ఐటీ హబ్ ఆటోనగర్ మరిన్ని పరిశ్రమలు రావాలని కొత్త కొత్తగూడాన్ని నేర్పించుకోవడంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. త్వరలో గడపగడపకి గడల కార్యక్రమం ప్రారంభం కానుంది ప్రతి గుడానికి ప్రతి తండాకు ప్రతి ఇంటికి వస్తానన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ గడల శ్రీనివాసరావు కొత్తగూడెం నుంచి తీసుకుపోవడానికి రాలేదని పుట్టిన ప్రాంతానికి తిరిగి ఇవ్వాలని వచ్చారని, గొప్ప మానవతామూర్తని,ఎన్నో లక్షల విలువ చేసే ఆపరేషన్లు ఉచితంగా చేస్తూ విద్య వైద్యం ఉపాధి కల్పిస్తూ సేవలందిస్తున్నారన్నారు.మేము అంతా మీ వెంట ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జిఎస్ఆర్ యువసేన సభ్యులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నేరు వాగు వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు మందులు పంపిణీ చేసిన పల్లా కిరణ్





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న జలగం నగర్, ధంసలాపురం, అగ్రహారం కాలనీ మరియు పద్మావతి నగర్, మోతి నగర్, బొక్కల గడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అద్వర్యంలో బియ్యం , నిత్యావసర సరుకులు, బట్టలు మరియు మందులు పంపిణి చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.











### పాలేరు నవోదయను సందర్శించిన

# సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు

### విద్యుత్ షాక్‌తో మృతి చెందిన విద్యార్థికి నివాళి

**కూసుమంచి, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం పాలేరు జవహర్ నవోదయ విద్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం సందర్శించారు. నిన్న విద్యాలయంలో మృతి చెందిన 12వ తరగతి (ఇంటర్) హాలయత్ దుర్గా నాగేందర్ చిత్రపటానికి నివాళలర్పించారు. అలాగే గాయపడిన ఈశ్వర్,శ్రీ కుమార్ ల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన తీరు మీద విచారణ అధికారి రీజినల్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌వీఎస్ హైదరాబాద్ అధికారిని ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కటుంబానికి ఎక్స్ గ్రేసియా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని విచారణ అధికారిని కోరారు. విద్యాలయంలో విద్యార్థులతో మాట్లాడి వసతుల గురుంచి అడిగి తెలుసుకున్నారు. అధ్యాపక బృందంతో మాట్లాడి తరగుతుల వివరాలు తెలుసుకున్నారు. విద్యాలయం మొత్తం తిరిగి పరిశ్రాలు అన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,జిల్లా నాయకులు రాయల నాగేశ్వర రావు,మండల పార్టీ అధ్యక్షుడు మట్టే గురవయ్య, పీపుల్స్ మార్చ్ కన్వీనర్ బుల్లెట్ బాబు,ఖమ్మం నగర అధ్యక్షుడు జావేద్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షడు మొక్కా శేకర్,కూసుమంచి కాంగ్రెస్ నాయకులు మంకెన వాసు తదితరులు ఉన్నారు.



### దుర్గా నాగేందర్ దహన సంస్కారాలకు

## మద్ది శ్రీనివాస్ ఆర్థిక సాయం..



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కూసుమంచి మండలం, పాలేరు నియోజకవర్గం, పాలేరు నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం కారణంగా, శనివారం విద్యుత్ ప్రమాదానికి గురై, మరణించిన, కోక్యా తండా గ్రామానికి చెందిన, హాలవత్ దుర్గా నాగేందర్, పార్థివదేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాలకు 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పాలేరు నియోజకవర్గ ముద్దు బిడ్డ, డా మద్ది శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్బంగా మద్ది మాట్లాడుతూ, చదువుకునే పిల్లల చేత ఇలాంటి పనులు చేయించటం సిగ్గు చేటని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని అన్నారు. మిగతా పిల్లలు కూడా విద్యుత్ ఘాతానికి గురికావడం బాధాకరమని, తక్షణమే చనిపోయిన విద్యార్థి కుటుంబానికి, 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేసియా మరియు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు బానోత్ విజయ, సిపిఐ నాయకులు భూక్యా నరసింహ, కిసన్ నాయక్, అజ్మీరా ఖాళీ, పోటు అభిలాష్ చౌదరి బదావత్ నరేష్ నాయక్, హరినాద్ నాయక్, మంగు నాయక్, మద్ది గంగిరెడ్డి ఉమా మహేశ్వరావు పాల్గొన్నారు.

## 26 కుటుంబాలకు సోలార్ దీపాల పంపిణీ

**కారేపల్లి, కెరటం న్యూస్:** కారేపల్లి మండల పరిధిలోని ఎర్రబోడుకు సమీపములో అడవిలో విద్యుత్ సౌకర్యం లేని ఆదివాసి వలస గుత్తి కోయలకు దట్టమైన కోయ గుడెమైన వూటవాగులోని 26 కుటుంబాలకు సోలార్ దీపాలను కారేపల్లి ఎస్ఐ పుష్పాల రామారావు ఆదివారం అందించారు. జీఐవీ ఈ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యములో వూటవాగు గ్రామములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో సంస్త సభ్యులు పాల్గొని సోలార్ దీపాలను పంపిణీ చేశారు.



# వరద బాధితులను ఆదుకోవాలి: పోటు

### సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా డిమాండ్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో అతి వర్షాల వల్ల వేల కుటుంబాలు దెబ్బతిన్నాయి.. దాదాపుగా 2లక్షల ఎకరాలలో పంట ధ్వంస మయ్యింది.. వేల ఎకరాలలో మేట వేసి తక్షణమే సేద్యం చేసుకొనే అవకాశం లేకుండా పోయింది.. అనేక ఇండ్లు కూలిపోయాయి.. ముఖ్యంగా ప్రజలు కట్టు బట్టలతో మిగిలారు. ఈ ప్రకృతి విపత్తు ఎంతో విషాద కరమైనది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఈ విపత్తు సమయంలో బాధ్యత వహించాలని, యుద్ద ప్రాతపదికగా చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా కోరుతున్నది. వొకరి మీద మరొకరు నెపం పెట్టుకొనే రాజకీయ విన్యాసాలు వదిలి వేయాలి. కలసి భాదితులకు సహకారం అందించాలని డిమాండ్ చేస్తున్నాము.

1) తక్షణం నెల రోజుల ఆహార పదార్థా లను అందించాలి.

2) తక్షణమే కాలూ చేయీ కూడ దీసుకోడానికి 25వేల రూపాయలు ప్రతీ కుటుంబానికి ఇవ్వాలి.

3) కేంద్ర, రాష్ట్ర బృందాలు నష్ట వివరాలు శాస్త్రీయంగా, యుద్ధప్రాతిదికన సర్వే చేయాలి.

4) ఇండ్లు పూర్తిగా పోయిన వారికి రూ.5లక్షలు, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి 2 లక్షల రూపాయలు ఇవ్వాలి.

5) ఎకరాకు నష్ట పరిహారం లక్ష రూపాయలు అందించాలి.

6) ఇసుక మేట తీయడానికి లక్ష రూపాయల వరకు ఇవ్వాలి.

7) తిరిగి వ్యవసాయం చేయడానికి విత్తనాలు, ఎరువులు, ఇంపుట్స్ ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి.

8) రైతు రుణాలను రద్దు చేయాలి.

9) వ్యసాయకూలిలకు 50000 రూపాయలు వరద సహాయం అందించాలి.

10) యుద్ద ప్రాతిదికగా చెరువుల గండ్లు, తెగిన రోడ్డు మార్గం లను బాగు చేయాలి.

11) కేంద్రం తక్షణమే నిధులు మంజూరు చేయాలి.

12) వరద ప్రాంతాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి.

పజాపంథా కార్యకర్తలు వరద ప్రాంతాలలో బాధ్యతగా భావించి సహాయ చర్యలలో పాల్గొనాలని కోరుతున్నాము. బాధితులకు బట్టలు, తిండి గింజలు, వైద్య సహాయం అందించే సేవలు చేయాలని కోరుతున్నాము.

## మణిపూర్ ఘటనకు నిరసనగా ఫాస్టర్లు శాంతి ర్యాలీ

**నిజామాబాద్ ప్రతినిధి, కెరటం న్యూస్:**నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఇటీవల జరిగిన మణిపూర్‌లో జరిగిన దాడులను నిరసనగా శాంతి ర్యాలీ తీయడం జరిగింది భీంగల్ మండల పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ విశ్వాసులతోపాటు క్రైస్తవుల పైన మహిళల పైన జరుగుతున్న దాడికి నిరసనగా శాంతి రాలి నిర్వహించడం జరిగింది మణిపూర్ రాష్ట్రము శాంతి చేకూరాలని అన్నారు కులాల మధ్య మతాల మధ్య విభేదాలను పెడుతున్న అల్లరి మూకలును శిక్షించాలని భారతదేశంలో మహిళలను అవమానించిన వారిని శిక్షించాలనిఇట్టి కార్యక్రమంలో భీంగల్ మండల పాస్టర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పాస్టర్ ఇజ్రాయిల్ అధ్యక్షుడు పాస్టర్ ప్రేమ్ కుమార్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ సుధాకర్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ దేవదాస్ పాస్టర్ సామెల్ పాస్టర్ జీవరత్నం పాస్టర్ డేవిడ్ రాజ్ పాల్గొన్నారు.



## వైభవంగా వురిమళ్ల ఫౌండేషన్
# పురస్కారాల ప్రదానోత్సవం

- **నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం ప్రదానం**
- **కథల, కవితల సంకలనం ఆవిష్కరణ**



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం ఆదివారం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో వైభవంగా జరిగింది. వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన భోగోజు సముద్రమ్మ–పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారాన్ని ఖమ్మానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు ప్రదానం చేశారు. పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేశారు. అనంతరం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు పురస్కారాలు అందచేశారు. కథల పోటీల్లో ప్రథమ బహుమతిని శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), ద్వితీయ బహుమతిని మరీదు వేణు(ఖమ్మం), తృతీయ బహుమతిని ఎనుగంటి వేణుగోపాల్(జగిత్యాల), కన్సోలేషన్ బహుమతులను శైలజామిత్ర(హైదరాబాద్), సింహ ప్రసాద్(హైదరాబాద్), ఎల్.విజయదుర్గ (నెల్లూరు)ఆర్‌సి కృష్ణస్వామి రాజు (తిరుపతి) గెలుచుకున్నారు. వీరిలో మరీదు వేణు, ఎనుగంటి వేణుగోపాల్, ఆర్‌సి కృష్ణస్వామి రాజు సభకు హాజరై బహుమతిని అందుకున్నారు. కవితల పోటీల్లో ప్రథమ బహుమతిని కటుకోజ్వల రమేష్(ఖమ్మం), ద్వితీయ బహుమతిని సిహెచ్ వరహ కృష్ణ(కాకినాడ), తాళ్లపల్లి యాకమ్మ(మహబూబాబాద్), ప్రోత్సాహక బహుమతులను అనుసూరి వెంకటేశ్వరరావు (హైదరాబాద్), చొక్కర తాతారావు(వైజాగ్), పి.గాయత్రి(ప్రకాశం) గెలుచుకున్నారు. వీరు సభకు హాజరై బహుమతులను అందుకున్నారు. అనంతరం జరిగిన సభలో ప్రముఖ విద్యావేత్త, సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ వురిమళ్ల ఫౌండేషన్ చేస్తున్న సాహిత్య సేవలను కొనియాడారు. ఐదో వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ శుభాకాంక్షలు తెలిపారు. తినే తిండిపైనా ఆంక్షలు పెట్టే సమాజం నేడు కనిపిస్తోందని, అలాంటి వాటిని జనంలోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత కవులపైనే ఉందన్నారు. అలాంటి కవులను ప్రోత్సహిస్తున్న వురిమళ్ల సునందను అభినందించారు. అనంతరం కథల, కవితల పుస్తకాన్ని ప్రముఖ కవి, వాగ్గేయకారుడు కన్నెగంటి వెంకటయ్య సమీక్షించారు. కథల, కవితల సారాంశాన్ని విశదీకరిస్తూ వాటి ఔన్నత్యాన్ని సభికులకు వివరించారు. ఇంకా ఈ సభలో మహిళా భారతి అధ్యక్షురాలు, ప్రముఖ రచయిత్రి దాసోజు పద్మావతి మాట్లాడుతూ మన మూలాలను మరిచిపోవద్దని, తెలుగు భాష గొప్పతనాన్ని పదిమందికి చాటి చెప్పాలన్నారు. ప్రముఖ కవి డాక్టర్ పోతగాని సత్యనారాయణ, ప్రముఖ విమర్శకులు వంశీకృష్ణ మాట్లాడారు. అక్షరాల తోవ సాహిత్య సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ సభా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు హెచ్‌వివిఎల్ ప్రసాద్‌బాబు, సయ్యద్ షఫీ, ఇబ్రహీం నిర్గుణ్, లెనిన్ శ్రీనివాస్, పగడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ రచయిత్రులు తాళ్లూరి లక్ష్మీ, తాళ్లూరి రాధ, ఫణిమాధవి, తోట సుభాషిణి, ప్రముఖ కమెడియన్ మొగిలి, ప్రముఖ గాయకులు శ్రీనివాసరెడ్డి, పాగి వెంకన్న, మోదుగు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



# బోనాల వేడుకల్లో పొంగులేటి

- బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి పలువురు చేరిక
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శ్రీనివాస రెడ్డి

కంటోన్మెంట్, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవితో కలిసి సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్నానగర్ పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం జరిగిన శ్రావణ మాస బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రజలందరినీ సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. అనంతరం కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డు 2 (రసూల్ పుర)కు చెందిన బీజేపీ పార్టీ మాజీ వార్డు సభ్యుడు శ్యాంసన్ రాజును, ఆ పార్టీ నాయకులు స్వరూప మలిక్, తోకల బాలరాజు ను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి పొంగులేటి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిందని... రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు, దీవెనలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు బహుమతిగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి, సంజీవరావు, మురళీ, జెర్రిపోతులు సాయి, మారుతి గౌడ్, ఆస్గార్ పాల్గొన్నారు.



# రూ.18 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ఖమ్మం బ్యూరో, జూలై 30, కెరటం న్యూస్

అనారోగ్యం పాలై మెరుగైన వైద్యం చేయించుకోడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి నిరుపేద వినియోగించుకోవాలని కోరారు. తన సిఫారసు మేరకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఎంపీ రవిచంద్ర పంపిణీ చేశారు. సుమారు 23 మందికి 18 లక్షల రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకో మెడికల్ కాలేజీ... నియోజకవర్గానికి ఓ సర్కారు ఆసుపత్రులను కట్టిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రెండు మెడికల్ కాలేజీలు.. నియోజకవర్గానికో డయాలిసిస్ సెంటర్ వచ్చిందని అన్నారు. జిల్లాలో ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా.. ప్రతిదానికి హైదరాబాద్ కు వెళ్లాల్సిన పనిలేకుండానే మన జిల్లా ప్రధానాసుపత్రిలోనే అన్ని సేవలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం పేదల గురించి ఆలోచించే కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రిని తిరిగి మూడో సారి గెలిపించుకోవాలని ఎంపీ రవిచంద్ర కోరారు. కార్యక్రమంలో బొమ్మెర రాంమూర్తి, ఆకుల గాంధీ, లింగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్‌కు కనువిప్పు కలగాలని
# బోనమెత్తిన పంచాయతీ కార్మికులు



రఘునాదపాలెం, కెరటం న్యూస్

25రోజులుగా సమ్మె చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసనగా గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె శిభిరం వద్ద నుండి బోనాలు ఎత్తి సమిప నాగమ్మ గుడి వరకు ప్రదర్శన నిర్వహించారు అనంతరం దేవతకు బోనాలు సమర్పించారని కేసీఆర్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మందా వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రఘునాదపాలెం మండల కేంద్రంలో యంపిడిఓ ఆఫీస్ ఎదుట 25వ రోజు జరిగిన పంచాయతీ కార్మికుల సమ్మె బోనాల కార్యక్రమాని వారు హజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామ పంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.19,500 లు అమలు చేయాలని పి.ఎఫ్, ఇయస్ఐ,ప్రమాదభీమా లాంటి సౌకర్యాలు పంచాయతీ వర్కర్లకు కల్పించాలని వేతనాలు చెల్లింపులకు ప్రభుత్వమే గ్రాంట్ విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం నిర్వధిక సమ్మె చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమించే దాని కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో సీజన్ వారి వ్యాధులు ప్రబలకుండా కరోనా సమయంలో తమ ప్రాణాలకు తెగించి పనిచేశారని గుర్తు చేశారు. కేంద్ర నిధులతో గ్రామపంచాయతీ కార్మికులకు జీతం చెల్లిస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి చిన్న గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకుని సిబ్బందిని నియమించారు ఈ సిబ్బందికి కనీస వేతనాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. అయినా గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్ది పంచాయతీలకు అవార్డులు వచ్చే విధంగా వారి యొక్క కష్టం ఇందులో ఉందని వారి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళనకు దిగిన కార్మికుల పట్ల అధికారులు బెదిరింపులకు పాల్పడటం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఈ కార్మికుల జీతాలు పెంచి వారి సమస్యలను పరిష్కరించాలని లేదంటే రానున్న రోజుల్లో సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జేఏసీ నాయకులు రామదాసు, నారాయణ, మంగీలాల్, రాజగోపాల్, సుక్కయ్య, లింగయ్య, మధు, నెహ్రూ, వీరయ్య, ఉపేందర్, కోటేశ్వంరావు, సైదులు, నాగరాజు, రంజాన్, కిషన్, దర్మేందర్, రేణుక విజయలక్ష్మి కళావతి, నాగమణి, పర్వీనా ,లలితమ్మ పాల్గొన్నారు.